సాక్షి విజయనగరం

బుధవారం । 16 । ఆగస్టు । 2023



రామనారాయణంలో ప్రత్యేక పూజలు

విజయనగరం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రామనారాయణంలోని దేవతామూర్తులను కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల వస్త్రాలతో అలంకరించారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరం టౌన్: మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో మంగళవారం 'నా మట్టి - నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



మువ్వన్నెల ముచ్చట

చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఆవిష్కరించిన 23 మీటర్ల జాతీయ జెండా చూపరులను ఆకర్షిస్తోంది. మెయిన్ రోడ్ నుంచి వెళ్లేవారంతా జెండాకు వందనం చేస్తున్నారు.

న్యూస్‌రీల్

వెయిట్‌లిఫ్టర్స్‌పై అభినందనల జల్లు



పల్లవికి జ్ఞాపిక అందజేస్తున్న ఇన్‌చార్జి మంత్రి ముత్యాలనాయుడు

విజయనగరం ఫోర్ట్: ఏసియన్, కామన్వెల్త్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలునాయుడు అభినందించారు. క్రీడాకారులు పల్లవి, బి.హారిక, సీహెచ్ శ్రీలక్ష్మి, ఎస్.గురునాయుడుకు జ్ఞాపికలు అందజేశారు.

రైతులకు ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శేషశైలజ

దత్తిరాజేరు: గిరిజన యూనివర్సిటీకి కె.కొత్తవలస జాతీయ రహదారి నుంచి 120 అడుగులు అప్రోచ్ రోడ్డును రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్మిస్తామని బొబ్బిలి ఆర్డీఓ శేషశైలజ తెలిపారు. ఎస్.భూర్జవలస పంచాయతీ కార్యాలయం వద్ద రోడ్డు నిర్మాణానికి ఇరు వైపులా భూములు ఉన్న రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. గతంలో సేకరించిన స్థలంలో గెడ్డలు ఉన్నందున అక్కడ నిర్మాణం చేపట్టరాదని ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రోడ్డు మ్యాప్‌ను మార్చినట్టు తెలిపారు. కొత్తగా కొంత భూములు కావాల్సి ఉన్నందున రైతులు సహకరించాలని కోరారు.

తగ్గిన అల్లం ధర



కురుపాం: స్థానిక మార్కెట్లో అల్లం ధర ఒక్కసారిగా పడిపోయింది. గత రెండు వారాల కిందట కేజీ దేశవాళి అల్లం ధర రూ.130 వరకు పలకగా మంగళవారం కేజీ అల్లం ధర రూ.70కు పడిపోయింది. ఒక్కసారిగా కిలోకు రూ.60 తగ్గిపోవడంతో గిరిజన రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాలు కురవడంతో అల్లంలో నాణ్యత తగ్గే అవకాశం ఉండడంతో డిమాండ్ తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు.

త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రం

- సైనిక పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న సైనిక స్కూల్ ప్రిన్సిపాల్, తదితరులు

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక పాఠశాలలో దేశ 77వ స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సైనిక పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్య్ర ఫలాలు సిద్ధించాయన్నారు. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి, దేశసేవకు అంకితం కావాలన్నారు. భరతమాత సేవలో తరించేందుకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమానికి ముందుగా సైనిక స్మారక చిహ్నం ముందు పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. విద్యార్థుల డ్రిల్ ప్రదర్శనలను తిలకించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కేశవ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిరంగంలోనూ విజయపథం



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జేసీ మయూర్‌అశోక్



- ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తోడ్పాటుతో సర్వతోముఖాభివృద్ధి
- విజయనగరం ప్రజల దీర్ఘకాల ఆశ ప్రభుత్వ మెడికల్ కాలేజీ త్వరలోనే సాకారం
- ఉత్తరాంధ్ర అభివృద్ధి దిక్సూచి భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు
- ఆనందోత్సాహాలతో 77వ స్వాతంత్య్ర దినోత్సవం

సాక్షి ప్రతినిధి, విజయనగరం: మహాకవి గురజాడ వెంకటఅప్పారావు, ఆదిభట్ల నారాయణదాసు, ద్వారం వెంకటస్వామినాయుడు, కోడి రామమూర్తి వంటి మహనీయులు నడియాడిన నేల ఇది.. విజయనగరం ఖ్యాతి ప్రపంచవ్యాప్తం.. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిచేయడమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ త్వరలోనే సాకారం కాబోతోందని వెల్లడించారు. విజయనగరం జిల్లానే గాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధికే దిక్సూచి కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. విజయనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 77వ స్వాతంత్య్ర దినోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఘనంగా స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఇన్‌చార్జి మంత్రి బూడి ఆవిష్కరించారు. గౌరవ వందనం సమర్పించారు. పరేడ్‌లో పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. శాంతికి ప్రతీకగా కపోతాలను డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ఎగురవేశారు. అనంతరం ఆహూతులకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. పటిష్టంగా, అవినీతిరహితంగా, అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, జిల్లాలో మైలురాళ్లుగా నిలిచిన కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆ విషయాలు ఇలా...

జగనన్నకు చెబుదాం: సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు పొందడంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను శతశాతం సంతృప్తికరంగా పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టోల్ ఫ్రీ నంబరు 1902 ద్వారా జిల్లాలో ఇప్పటివరకూ అందిన 4,649 వినతుల్లో 4,583 పరిష్కారమయ్యాయి.

జగనన్న సురక్ష: క్షేత్రస్థాయిలో ప్రజలకు 11 రకాల ప్రభుత్వ సేవలను ఎలాంటి రుసుం లేకుండా అందించడానికి జూలై నెలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని 5.16 లక్షల కుటుంబాలను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిశారు. 19 ప్రభుత్వ శాఖల పరిధిలోని 111 అంశాల్లో 4.86 లక్షల మందికి ఉచిత సేవలు అందాయి.



పోలీసుల గౌరవ వందనం



గడప గడపకు మన ప్రభుత్వం: సుమారు రూ.74.06 కోట్లతో సిమెంట్ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, సీసీ డ్రైన్‌లు ఇలా 2454 ప్రాధాన్యత పనులను ప్రజాప్రతినిధులు ప్రతిపాదించారు. వాటిలో రూ.10.06 కోట్ల విలువైన 351 పనులు ఇప్పటికే పూర్తయ్యా యి. రూ.52.83 కోట్ల విలువైన 1858 పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

ప్రభుత్వ మెడికల్ కాలేజీ: జిల్లా వైద్యరంగ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా 70 ఎకరాల విస్తీర్ణంలో రూ.500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వం శరవేగంగా నిర్మిస్తోంది. త్వరలో సీఎం దీనిని ప్రారంభించనున్నారు.

భోగాపురం విమానాశ్రయం: భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం... ఇలా అన్నీ పక్కాగా పూర్తిచేసిన తర్వాతనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత మే నెలలో శంకుస్థాపన చేశారు. ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్నే మార్చేసే ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పర్యాటకాభివృద్ధితో పాటు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

గిరిజన విశ్వవిద్యాలయం: సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మెంటాడ, గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దత్తిరాజేరు మండలాల సరిహద్దులో 560 ఎకరాల భూమిని ప్రభుత్వం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం అప్పగించింది. రూ.50 కోట్లతో మౌలిక వసతులన్నీ కల్పిస్తోంది. త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది.

మూడో రైల్వే లైన్: బైపాస్ రైల్వే లైన్, ఇతర నిర్మాణాల కోసం 132.46 ఎకరాలను, మూడో రైల్వే లైన్ నిర్మాణానికి 80.82 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. మొత్తం 213.28 ఎకరాలకు గాను ఇప్పటికే 182 ఎకరాలను రైల్వేశాఖకు అప్పగించింది.

ప్రాధాన్యత భవనాలు: గ్రామస్థాయిలోనూ ప్రభుత్వ కార్యాలయాలు సొంత భవనాల్లోనే ఉండేలా ప్రాధాన్యతా భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. 530 గ్రామ సచివాలయ భవనాలకు గాను ఇంతవరకు 392 పూర్తయ్యాయి. 496 ఆర్‌బీకే భవనాలకు 286, అలాగే 435 వెల్‌నెస్ కేంద్రాలకు 182 పూర్తయ్యాయి. సెప్టెంబర్ నాటికి అన్నీ పూర్తి చేయాలన్నదే లక్ష్యంగా నిర్దేశించాం.

వ్యవసాయానికి మద్దతు : వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ పథకం కింద ఈ ఏడాది మొదటి విడతగా 2.58 లక్షల రైతు కుటుంబాలకు రూ.193.74 కోట్ల పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ ఖరీఫ్‌లో రూ.824 కోట్ల పంట రుణాలు మంజూరు చేసింది. 494 రైతుసంఘాలకు రూ.13.89 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాలను అందించింది. 11730 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులను జారీ చేసింది. ఈ ఖరీఫ్‌లో సుమారు 43వేల మెట్రిక్ టన్నుల వరి విత్తనాలను అందించింది. 23,052 మెట్రిక్ టన్నుల ఎరువులను సిద్ధం చేసింది. ఈసారి 50,366 ఎకరాల విస్తీర్ణానికి ప్రకృతి వ్యవసాయం సాగును పెంచాలనేది లక్ష్యం. త్వరలో మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాం. ఇటీవల ఎల్.కోట మండలం కళ్లేపల్లిరేగలో ఆరోగ్య మిల్లేట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో ఆర్‌బీకేల ద్వారా 89,947మంది రైతుల నుంచి 3.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వారికి రూ.697.18 కోట్లు నేరుగా చెల్లించింది.

వైఎస్సార్ మత్స్యకార భరోసా: ఈ ఏడాది వేట విరామ సమయంలో 3,522 మంది మత్స్యకారులకు రూ. 10వేలు చొప్పున ప్రభుత్వం భృతి అందించింది. రూ.23.73 కోట్లతో చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి ఇటీవల ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

వైద్య, ఆరోగ్య రంగానికి పెద్దపీట: జిల్లా సర్వజన ఆసుపత్రిని రూ.5 కోట్లతో ప్రభుత్వం ఆధునీకరించింది. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో జిల్లాలోని 48 పీహెచ్‌సీల పరిధిలో నెలలో ప్రతీ గ్రామానికి రెండుసార్లు 104 వాహనంలో వైద్యులు వెళ్తున్నారు. ప్రజలకు అవసరమైన 14 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. 74 రకాలు మందులను ఉచితంగా అందిస్తున్నారు.

విద్యారంగంలో సంస్కరణలు: 18,101 మంది విద్యార్థులకు, వారికి బోధించే 3685 మంది టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా ప్రభుత్వం అందించింది. మన బడి నాడు-నేడు పథకం మొదట విడతలో 841 పాఠశాలలను రూ.185 కోట్లతో, రెండో విడతలో 720 పాఠశాలలను రూ.220 కోట్లతో అభివృద్ధి చేసింది. 17 జూనియర్ కళాశాలను రూ. 11.81 కోట్లతో ఆధునీకరిస్తున్నారు. జగనన్న అమ్మ ఒడి పథకంలో 1,66,180 మంది తల్లుల ఖాతాల్లో రూ.249,27 కోట్లు, జగనన్న విద్యాకానుక కింద 1.40 లక్షల మంది విద్యార్థులకు రూ.35 కోట్ల విలువైన కిట్లు పంపిణీ చేశారు. జగనన్న విద్యా దీవెన పథకంలో గత ఏడాది 46,383 మంది విద్యార్థులకు రూ. 56.78 కోట్ల మేర, జగనన్న వసతి దీవెన కింద 43915 మందికి రూ.41.02 కోట్ల మేర చెల్లించారు.



మువ్వన్నెల రంగులు విదుల్చుతున్న ఫైర్ సిబ్బంది

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు: మొదటి విడతలో 78,127 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటికే 33,957 పూర్తయ్యాయి. సుమారు రూ.755.58 కోట్ల మేర బిల్లులు చెల్లించారు. టిడ్కో ఆధ్వర్యంలో పట్టణ ప్రాంత ప్రజలకు రూ.391 కోట్ల అంచనావ్యయంతో 6,368 ఇళ్లను నిర్మించాం.

సామాజిక ఆర్థిక భరోసా: గత ఏడాది కాలంలో 28వేల స్వయం సహాయక సంఘాలకు రూ.1034 కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి ద్వారా 43,223 మందికి రూ.199.43 కోట్ల మేర రుణాలను మంజూరు చేశాం. వైఎస్సార్ చేయూత పథకంలో 1,41,347 మంది మహిళలకు రూ.734,27కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 31,070 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,50,108 మంది సభ్యులకు రూ. 640.27 కోట్ల మేర అందజేశాం. జగనన్న తోడు పథకంలో చిరువ్యాపారులు 76,460 మందికి రూ.76.46 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో 37,851 స్వయం సహాయక సంఘాలకు చెందిన 4.30 లక్షల మంది సభ్యులకు రూ.119.82 కోట్ల మేర అందించాం. జగనన్న చేదోడు కింద 46,915 మందికి రూ.46.91 కోట్లు ఆర్థిక సాయం చేశాం. వైఎస్ ఆర్ కాపునేస్తం పథకంలో 15,856 మందికి రూ.23.78 కోట్లు, ఈబీసీ నేస్తం కింద 10,710 మందికి రూ.16.06 కోట్ల మేర లబ్ధి కలిగింది. వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకంలో 2,841 చేనేత కుటుంబాలకు రూ.6.81 కోట్లు, వైఎస్ఆర్ వాహన మిత్ర పథకంలో 13,830 మంది డ్రైవర్లకు రూ.54.76 కోట్ల మేర సహాయం అందింది. స్వాతంత్య్ర దినోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్‌రావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు పెనుమత్స సురేష్‌బాబు, పాకలపాటి రఘువర్మ, గజపతినగరం, నెల్లిమర్ల ,రాజాం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కంబాల జోగులు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయయాదవ్, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ అవనాపు భావన తదితరులు పాల్గొన్నారు.



వేడుకలను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



వేడుకలకు హాజరైన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

ఆకట్టుకున్న స్టాల్స్

విజయనగరం ఫోర్ట్: పోలీస్ పేరెడ్ గ్రౌండ్‌లో డీఆర్‌డీఏ, మెప్మా, జిల్లా పరిషత్, స్పోర్ట్స్ అథారిటీ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సర్వే, చేనేత, ఫిష్ ఆంధ్ర, ఐసీడీఎస్, పశుసంవర్ధక, ఉద్యాన, ఏపీఎంఐపీ, విభిన్నప్రతిభావంతుల శాఖలు ఆయా విభాగాల పనితీరు, సాధించిన విజయాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఇన్‌చార్జి మంత్రి సందర్శించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన పకోడీ, లడ్డూ, సున్నుండలు వంటి వంటకాలను రుచిచూసి బాగున్నాయని కితాబునిచ్చారు.



డీఆర్‌డీఏ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు

విద్యాశాఖ శకటానికి ప్రథమ బహుమతి

విజయనగరం ఫోర్ట్/విజయనగరం అర్బన్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వ్యవసాయ, డీఆర్‌డీఏ, డ్వామా, విద్య, సమగ్ర శిక్ష, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం, గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ, అటవీ, విద్యుత్, పంచాయతీరాజ్, పోలీస్, అగ్నిమాపక శాఖలు తమ ప్రగతిని తెలియజేసేలా శకటాలను ప్రదర్శించాయి. వీటిలో విద్య, సమగ్ర శిక్ష ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ స్థానం లభించగా, డీఆర్‌డీఏ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా), రెవెన్యూ శాఖ శకటానికి వరుసగా తర్వాత స్థానాలు లభించాయి. సంబంధిత అధికారులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.



ప్రథమ బహుమతి సాధించిన విద్య, సమగ్ర శిక్ష శాఖ శకటం

ఆద్యంతం.. ఆనందదాయకం

విజయనగరం టౌన్: పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్య్రవేడుకల్లో చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను కట్టిపడేశాయి. గంట్యాడ మండలం కేజీబీవీ విద్యార్థులు 'ఆలపించిన భారతీ పిలిచిందోయ్...., ద్వారకామయి అంధుల పాఠశాల విద్యార్థుల 'చక్ దే ఇండియా' పిరమిడ్ ప్రదర్శన, 'పుణ్యభూమి నా దేశం నమో నమామీ... గీతానికి ఫోర్ట్ సిటీ స్కూల్ చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఉత్తమంగా నిలిచాయి.

సేవలకు గుర్తింపు



సేవా పతకాలు అందుకుంటున్న వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు



కానిస్టేబుల్ బి.చంద్రశేఖర్ | ఏఆర్ ఎస్ఐ వి.కుమారస్వామి | రామభద్రపురం ఏఎస్ఐ ఎన్.చిన్నయ్య | ఎస్‌బీ హెచ్‌సీ శేఖరరావు



ఏఆర్ హెచ్‌సీ ఎం.కాశీవిశ్వనాథం | వన్‌టౌన్ హెచ్‌సీ బి.విశ్వనాథం | ఆంధ్ర ఏఎస్ఐ బి.వి.రమణ | ఏఆర్ ఎస్ఐ రామపండా

విజయనగరం క్రైమ్: జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభావంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం -2022కి గాను రాష్ట్ర ప్రభుత్వం సేవాపతకాలు ప్రకటించింది. వాటిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో ప్రదానం చేశారు. పతకాలు పొందిన వారిలో.. ఆర్మ్‌డ్ రిజర్వు ఆర్ఎస్ఐ వి.కుమారస్వామి మహోన్నత సేవాపతకం అందుకున్నారు. సేవాపతకాలు అందుకున్న వారిలో రామభద్రపురం ఏఎస్ఐ ఎన్.చిన్నయ్య, స్పెషల్ బ్రాంచ్ హెచ్‌సీ ఎంఆర్‌సీహెచ్ శేఖరరావు, పోలీస్ కంట్రోల్ రూమ్ కానిస్టేబుల్ బి.చంద్రశేఖర్ ఉన్నారు. ఉగాది-2023 పురస్కారాలను వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు, ఆర్మ్‌డ్ రిజర్వు ఏఆర్ ఎస్ఐ రామపండా, ఆంధ్ర ఏఎస్ఐ బి.వి.రమణ, వన్‌టౌన్ హెచ్‌సీ బి.విశ్వనాథంకు ప్రదానం చేశారు. ఉత్కృష్ట సేవా పతకాన్ని ఆర్మ్‌డ్ రిజర్వు హెచ్‌సీ ఎం.కాశీవిశ్వనాథం అందుకున్నారు. పోలీస్ శాఖలో ప్రతిష్టాత్మకంగా భావించే పతకాలు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఎం .దీపిక, ఇతర పోలీస్ అధికారులు అభినందించి, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలషించారు.

సచివాలయ ఉద్యోగికి రాష్ట్రస్థాయి అవార్డు



రాష్ట్రస్థాయి అవార్డును అందుకుంటున్న డిజిటల్ అసిస్టెంట్ అయ్యప్ప

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని శివరాం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ పట్నాల అయ్యప్పను రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. జిల్లాలో మాస్టర్ ట్రైనర్‌గా, ఉద్యోగులకు కొత్త సర్వీసులపై శిక్షణ ఇవ్వడం, క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో చూపిన ప్రతిభకు అవార్డు వచ్చింది. విజయవాడలో జరిగిన గ్రామ, వార్డుశాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ డైరెక్టర్ లక్ష్మీషా చేతులమీదుగా అవార్డు అందజేశారు.

క్లుప్తంగా

రైలు ఢీకొని వ్యక్తి మృతి



పైడిరాజు(ఫైల్)

చీపురుపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆముదాలవలస జీఆర్‌పీ ఎస్సై సీహెచ్.శ్రీనివాసరావు ఈ ఘటనపై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని విజయాకాలనీకి చెందిన అలజంగి పైడిరాజు(34) సోమవారం రాత్రి గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో అత్తవారింటికి వెళ్లాడు. అక్కడి నుంచి మంగళవారం ఉదయం బయల్దేరి చీపురుపల్లి రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. రైల్వేస్టేషన్‌లో ఒకటవ ఫ్లాట్‌ఫారం నుంచి రెండో ఫ్లాట్‌ఫారానికి పట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా బెంగుళూరు నుంచి హౌరా వెళ్తున్న దురంతో సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పట్టణంలోని పోస్టల్ కార్యాలయం పక్కన సెలూన్ సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కుటుంబాన్ని పోషించాల్సిన యజమాని రైలు ప్రమాదంలో మరణించడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీపురుపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై తెలిపారు.

కొత్తవలసలో గుర్తు తెలియని వ్యక్తి..



రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

కొత్తవలస: కొత్తవలస నుంచి పెందుర్తి రైల్వే లైన్‌లో కొత్తవలస రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం ఉదయం రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందాడు. మృతుడి శరీరంపై ఫుల్‌ప్యాంట్, టీషర్టు ఉన్నట్లు రైల్వే ఎస్సై నాయక్ తెలిపారు. మరే ఇతర వివరాలు తెలియరాలేదన్నారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,380-00
బంగారం(22సి. 10గ్రా.)	55,350-00
వెండి (కిలో)	80,000-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹128	₹226	₹ 236





ప్రశంసా పత్రం అందుకుంటున్న, వి.తారకరామారావు, జిల్లా వ్యవసాయాధికారి

పి.శ్రీనివాసరావు, డీటీ, జామి; పి.లావణ్య, డీటీ, పూసపాటిరేగ; కె.సూర్యకాంతం, డీటీ డెంకాడ; ఎస్.శ్రీనివాసరావు, డి.టి, భోగాపురం

జి.సత్యరాజ్, హెల్త్ ఎడ్యుకేటర్, డీఎంహెచ్‌వో ఆఫీస్; గంధి నాగలత, టౌన్ ప్లానింగ్ అధికారి, రాజాం; సృష్ణ హైందవి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,రాజాం; వాసుదేవరావు, డిప్యూటీ డీఈవో; కె.విజయకుమారి, పసీడీపీవో, విజయనగరం; కె.వెంకటరమణ, ఎ.డి, బహుళార్థ పశువైద్యశాల; సీహెచ్ లలిత, పశువైద్యాధికారి, విజయనగరం; చాందిని, ఎఫ్‌డీవో, భోగాపురం; ప్రసాదరావు, డీఈ, గజపతినగరం, పంచాయతీరాజ్; సరస్వతమ్మ, ఉప ఖజానాధికారి; ఎస్.రాజేశ్వరి, ఏవో, విజయనగరం; వై.మన్మథరావు, మేనేజర్, వాణిజ్య పన్నుల శాఖ; డి.స్వాతి, ఈఎంటీ, 108; సులోచనారాణి, తహసీల్దార్ సంతకవిటి; బి.ప్రసాదరావు, ఏపీఎంఎస్ ఎం డీసీ ఈఈ; నీలకంఠరావు, ఏవో, కలెక్టరేట్

- ఉత్తమ అధికారులకు ప్రశంసలు

సేవలు భళా..!

విజయనగరం ఫోర్ట్: 77వ స్వాతంత్య్ర దినోత్సవం కార్యక్రమాలు స్థానిక పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న వారి వివరాలు..

వ్యవసాయశాఖ: జిల్లా వ్యవసాయ అధికారి వి.తారకరామారావు, ఏపీ వైద్యసేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఎస్.ప్రసాద్, ఏపీ టౌన్‌షిప్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.జ్యోతి, లీడ్‌బ్యాంకు డిస్ట్రిక్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో– ఆపరేటివ్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్దన, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామ్‌గోపాల్

విద్యాశాఖలో: డీఈవో డాక్టర్ బి. లింగేశ్వరరెడ్డి,

ఉద్యానవన శాఖలో: జిల్లా ఉద్యానాధికారి ఎ.వి.ఎస్.జమదగ్ని, ఏపీ స్టేట్ కో– ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్‌లో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ వై.విమల, విజయనగరంకార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, బొబ్బిలి పురపాలక శాఖ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సాంకేతిక సంచాలకుడు, జిల్లా కేంద్ర సమాచార అధికారి ఆర్.నరేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి ఎల్.ఎస్.వీ. శ్రీధర్ రాజా, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ బి.ఉమాశంకర్, సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి టి.త్రివిక్రమరావు, మైనార్టీ సంక్షేమ శాఖ డిప్యూటీ కలెక్టర్ ఎం.లావణ్య, గిరిజన సంక్షేమ శాఖ సాధికారత అధికారి టి.చంద్రశేఖరరావు

విజయనగరం కలెక్టరేట్‌లో..

ఎఫ్ విభాగం పర్యవేక్షకుడు గొట్టాపు రాము, సి విభాగం పర్యవేక్షకుడు బొండాడ నీలకంటరావు, డిప్యూటీ తహసీల్దార్ బొంగ నాగేశ్వరరావు, సీసీ టూ జాయింట్ కలెక్టర్ సోమశేఖర్, సీనియర్ సహాయకులు పతివాడ కాంత, ఎ.పార్థసారధి, జూనియర్ సహాయకులు బి.కిరణ్‌కుమార్, ఆర్.సునీత, రికార్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, ఎలక్షన్ సెల్ ఐ.టి.సపోర్ట్ ఎం.నాగరాజు, సి విభాగం టైపిస్టు బి.శ్రీనివాసరావు, డి విభాగం టైపిస్ట్ ఆర్.శివరావు, ఆఫీస్ సబార్డినేట్ అప్పలరాజు.

విజయనగరం ఆర్డీఓ కార్యాలయం పరిధిలో..

డీఐఓఎస్ దుర్గాప్రసాద్, రికార్డు సహాయకులు పరిడాల శ్రావణి, ఆఫీస్ సబార్డినేట్ షేక్ అజీం, మండల సర్వేయర్ గ్రంధి రాము, భోగాపురం ఉప తహసీల్దార్ ఎస్.శ్రీనివాసరావు, డెంకాడ ఉప తహసీల్దార్ కె.సూర్యకాంతం, వేపాడ మండల సర్వేయర్ జి.అప్పలనాయుడు, విజయనగరం రీ సర్వే ఉప తహసీల్దార్ చంద్రశేఖర్, పూసపాటిరేగ డిప్యూటీ తహసీల్దార్ పాడి లావణ్య, సీనియర్ సహాయకులు ప్రసన్నకుమార్, మండల సర్వేయర్ దివ్యమానస, సీనియర్ సహాయకులు సీహెచ్.సత్యనారాయణ, కొత్తవలస ఉప తహసీల్దార్ జె.కోట అప్పారావు, జామి ఉప తహసీల్దార్ సి.శ్రీనివాసరావు.

చీపురుపల్లి ఆర్డీఓ కార్యాలయం పరిధిలో..

సంతకవిటి ఉప తహసీల్దార్ ఎస్.రంజిత్, ఎం.అప్పలనాయుడు (మెరకముడిదాం), ఎస్.శివకృష్ణ (సీనియర్ సహాయకులు), వి.సత్యప్రసన్న (గుర్ల), పి.శివరామకృష్ణ (ఇప్పలవలస).

బొబ్బిలి ఆర్డీఓ కార్యాలయం పరిధిలో..

ఎస్.చిన్నారావు (బాడంగి), గర్భాపు అప్పయ్య (బొబ్బిలి), రెడ్డి ఉమా మహేశ్వరి (రామభద్రపురం), ఎస్.శ్రీనివాసరావు (నెమలాం), కె.స్వప్న (పూసువలస), ఎం.రామకృష్ణంనాయుడు (కోడూరు).

విజయనగరం కోనేరు రంగరావు కమిటీ సిఫార్సులు: సీ.హెచ్.కళ్యాణ్ (స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్), పి.శ్రావణ్‌కుమార్ (ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్), ఎం.సరస్వతి (డేటా ఎంట్రీ ఆపరేటర్).

చీపురుపల్లి భూ సేకరణ యూనిట్–2లో..

సీనియర్ సహాయకుడు బలిజేపల్లి రవికుమార్ విజయనగరం జిల్లా ఎస్పీ కార్యాలయం పరిధి కె.రవికుమార్ (రాజాం), సీసీఎస్ విభాగంలో ఎం.బుచ్చిరాజు, బి.సాగర్‌బాబు, పి.సిద్ధార్థ కుమార్ (ఆంధ్ర), బి.ప్రభావతి (డీసీఆర్‌బీ), పి.సూర్యకుమారి (భోగాపురం), బి.సురేంద్ర నాయుడు (ఆర్.బి.పురం),

జిల్లా సాయుధ విభాగంలో..

ఎ.రామకృష్ణ, ఎల్.శ్రీనివాసరావు, వి.నారాయణ రావు ఆర్.వెంకటలక్ష్మి, జూనియర్ సహాయకులు వి.శ్రీనివాసరావు సీహెచ్.రాంబాబు

ఫింగర్ ప్రింట్ యూనిట్:

బి.మురళీమోహనరావు, కె.శారదాదేవి, హెడ్ కానిస్టేబుల్ సీహెచ్‌సీ సత్యవతి, టూ టౌన్‌లో ఎం.ఎస్.రాజు, ఆర్.బి.పురంలో ఆర్.అప్పారావు, ఆర్.ఎ.వలసలో బి.మన్మథరావు, ఆర్.సూర్యనారాయణ (వంగర)

జిల్లా సాయుధ విభాగంలో..

ఎం.వెంకటరావు, డి.శ్రీనివాసరావు, బి.నారాయణరావు (కొత్తవలస), కె.చిన్నారావు (విజయనగరం), ఫింగర్ ప్రింట్ యూనిట్‌లో ఎం.శ్రీను, వి.వి.రమణారావు, ఎ.కృష్ణ, జి.సత్యంనాయుడు (విజయనగరం), ఎస్.శ్రీదేవి, జి.లావణ్య, పూర్ణ, పి.ఎస్.కె.రాజు, వి.నాగరాజు, పి.అప్పలకృష్ణ, ఎస్.వాసు, ఎస్.రమణ, పి.రామకృష్ణ, ఎస్.సత్యనారాయణ, జి.దాసు, ఎం.మురళి, ఐ.పద్మనాభం, ఎం.భాగ్యరాజు, జి.ఫణీంద్ర, కె.గణేష్,

విజయనగరం పోలీస్ ట్రెనింగ్ కళాశాలలో..

జి.వేణుగోపాల్, టి.అప్పలనాయుడు, కె.సురేష్, డి.సాయికృష్ణ, బి.వి.రమణరాజు, ఆర్.భాస్కరరావు, టి.సునీల్ కుమార్, ఎ.మౌనిక, ఎం.శ్రీరామ్‌కుమార్, బి.లక్ష్మీనారాయణ, ఎస్‌వి.మోహనరావు, ఎస్.అప్పారావు, పి.మోహనరావు, వై.గణేష్‌బాబు, పి.అప్పలనాయుడు, బి.సత్యనారాయణ, వై.భాస్కరరావు, వి.గౌరీనాయుడు, కె.మోహనరావు, పీఎస్.ప్రకాశ్ రావు డి.లక్ష్మణరావు, హెచ్.అప్పలరాజు

విజయనగరం చింతవలస 5వ బెటాలియన్‌లో..

బి.శ్యామ్ సుందరరావు, ఎ.రవి, బి.రామారావు, సీహెచ్.లచ్చయ్య, జి.రాజారావు, ఎం.ఎరుకు నాయుడు, కె.సత్యారావు, ఎ.చిన్నారావు, ఎం.ఇంద్రుడు, ఎం.జగదీష్, పి.రవీంద్ర, ఆర్.రాంబాబు, డి.నిర్మల్ కుమార్, ఎం.అప్పలరాజు, బి.సూర్యనారాయణ, ఎం.సంగేశ్వరరావు, ఎస్.శేషగిరి, జేసీహెచ్.నాయుడు, ఎంవీఆర్‌ఆర్.మూర్తి, వై.దినకర్, కేకేఎం.రాజు, జి.శ్రీనివాసరావు, ఆర్.సుందరరావు, ఎం.రాంబాబు, టి.ఉమామహేష్

విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవలు (విజయనగరం): డి.జగదీష్‌శాస్త్రి, డి.హేమసుందరరావు, పి.మహేష్, డి.రాజేష్, ఎస్.కనకారావు, పి.వెంకటరావు, ఎ.సత్యనారాయణ, టి.అనిల్‌కుమార్, బి.సత్యం, ఎస్.శ్రీను

చింతలవలస కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌స్టేషన్..

కె.వైకుంఠరావు, పి.రమేష్, ఎం.రామకృష్ణ, కె.సూర్యనారాయణ, పి.సూర్యనారాయణ, బి.అపర్ణ

విజయనగరం అవినీతి నిరోధక శాఖ:

కె.వాసు నారాయణ, ఎం.శివ, జి.వేంకటేశ్వరరావు, బి.వాసుదేవరావు

రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం..

సీహెచ్.సత్యనారాయణ, బి.సింహాచలం.

ప్రాంతీయ నిఘా విభాగం..

ఆర్‌పీఆర్.ప్రసాద్, ఎస్.అమ్మినాయుడు

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో

బి.శ్రీధర్, ఎం.డి.ఇబ్రహీం, ఎం.వి.ధనరాజు, వై.సరస్వతి, జి.శ్రీనివాసరావు

జిల్లా జైళ్ల శాఖ.

కె.కృష్ణమూర్తి, కె.ఉమాశంకరం, ఎస్.సత్యనారాయణ, కె.జోగినాయుడు, బి.గౌరినాయుడు

విజయనగరం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ..

బి.చక్రపాణి, జి.శ్రీనివాసరావు, కె.విశ్వేశ్వరరావు, పి.అరవింద్

విజయనగరం సర్వే, భూ రికార్డుల శాఖ:

టి.యజ్ఞేశ్వరరావు, కె.నారాయణరావు, పి.అప్పలస్వామి, బి.శివ

జిల్లా పౌరసరఫరాల శాఖలో..

కొట్నాన శ్రీనివాసరావు, వి.వి.ఆర్.జగన్నాథ రావు, ఆర్.సాయికృష్ణకుమార్, ఆర్.రవిశంకర్, టి.మాధురి, పి.కృపానంద్.

విజయనగరం పౌర సరఫరాల కార్పొరేషన్‌లో..

చీరాపు కృష్ణవేణి, మొయిద రాంబాబు, బాతిన మోహన్ మురళీధర్.

విజయనగరం జిల్లా సమాచార కేంద్రంలో..

బాలకృష్ణ బూరి, ఆర్.శంకరరావు, మహంతి శ్రీధర్.

విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ..

డాక్టర్ కె.వి.ఎస్.పద్మావతి, జె.సత్తిరాజు, వి.జయలక్ష్మి, ఎం.మన్మథ, కాకర పద్మవెంకటి

జిల్లా వైద్య విధాన పరిషత్.

డాక్టర్ ఎల్.ఉమామహేశ్వరి, ఊర్మిళ, ఎ.వి.ఆర్.జె.రవికుమార్

విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల

డాక్టర్ ఎస్.లక్ష్మి, డాక్టర్ ఎం.పి.శిరీష

విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

డాక్టర్ పి.ఎ.రమణి, డాక్టర్ లక్ష్మణరావు

ఏపీ వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ: ఎస్.భాస్కరరాజు, పి.అన్నాజీకుమార్, ఆర్.ఎస్.భగవాన్, ఎం.గంగాధరరావు

ఔషధ నియంత్రణ పరిపాలన: జి.కిశోర్ కుమార్.

విజయనగరం మున్సిపల్ ఏరియాలో పేదరిక నిర్మూలన మిషన్: ఎన్.మహేశ్వరరావు, ఎల్.వెంకటలక్ష్మి

విజయనగరం నగరపాలక సంస్థ:

ఐ.రమేష్‌రాజు, బి.వినోద్‌కుమార్, పి.గుంపస్వామి, ఆర్.సింహాచలం

నెల్లిమర్ల నగర పంచాయతీ: కె.త్రినాథ్, టి.రాము

రాజాం పుర పరిపాలన శాఖ: గ్రంధి నాగలత, కేఎస్‌పీ చక్రవర్తి

బొబ్బిలి పురపాలక శాఖ: ఎస్.రవికుమార్, వి.సురేష్

విజయనగరం ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్: సీహెచ్.వెంకటరావు, పి.శోభారాణి, బి.అనిల్‌కుమారి

మహిళా అభివృద్ధి/ శిశు సంక్షేమ శాఖ:

కె.విజయకుమారి, కె.పద్మ, కె.రమ్య

పట్టు పరిశ్రమలశాఖ: దేశాబత్తుల రామారావు,

జిల్లా నీటి యాజమాన్య సంస్థ: ఎస్.శివ ప్రసాద్ రాజు, ఎం.ఆదిబాబు, కె.కార్తీక్, టి.మాధవికుమారి, కె.చిన్నంనాయుడు.

జిల్లా పశు సంవర్థక శాఖ: డాక్టర్ కె.వెంకటరమణ, డాక్టర్ సి.హెచ్.లలిత, రెడ్డి సోమశేఖర్

జిల్లా పంచాయతీ శాఖ: టి.లక్ష్మణదొర, కె.అనిల్ కుమార్, ఎం.ఉమాశంకరి

డీఆర్‌డీఏ/వైఎస్సార్‌కేపీ: ఎ.ఈశ్వరరావు, డాక్టర్ బి.వి.వి.ఎస్.ఎస్.మూర్తి, జి.శ్రీనివాసరావు, వి.దుర్గమ్మ, యు.జగన్‌మోహనరావు, పల్లిలక్ష్మి, ఎస్.ఉషారాణి, ఆర్.ఆదినారాయణ.

జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం:

కోళ్ల చంద్రరావు, సాయిరేణుక, పి.వి.మల్లికార్జునరావు, బి.రామకోటి, టి.వెంకటరావు, పెంట లత, ఎస్.కిన్నెర, ఎం.రేణుక, టి.గణపతిరావు

సహకార శాఖలో: ఎ.విజయ్‌కుమార్, కె.వి.రమణమూర్తి,

యువజన సర్వీసుల శాఖ: బి.శ్రీను, సి.హెచ్.వి.రమణరావు,

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ : బి.రూప్‌కుమార్, అర్జి శ్రీనివాసరావు,

జిల్లా ప్రజా రవాణా అధికారి శాఖ: వై.ఎస్.రావు, కె.ఎం.రాజు, సి.హెచ్.వెంకటరావు, కె.వెంకటరాజు.

జిల్లా ఉద్యాన శాఖ: సీహెచ్.చంద్రశేఖరరావు, జి.సుధీర్‌కుమార్, ఎం.యామినీ దివ్య

గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ:

కె.ఆర్.వి.పైడిరాజు, సి.హెచ్.ప్రవీణ్ కుమార్, వి.జగన్‌మోహనరావు

జిల్లా పరిశ్రమల శాఖ: బి.కళింగవర్ధన్

మత్స్య శాఖ: యు.చాందిని, పి.జానకి

జలవనరుల శాఖ: ఎం.సురేష్ కుమార్

జిల్లా ఉపాధి కార్యాలయం: సీహెచ్.రామమోహనరావు

వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత శాఖ:

ఎ.శ్యామలకుమారి, ఎస్.కృష్ణవేణి

వెనుకబడిన తరగతుల కో– ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్: ఆర్.రామకృష్ణ

జిల్లా గ్రంథాలయ సంస్థ: సీహెచ్ కృష్ణమూర్తి

జిల్లా అటవీ శాఖ: వి.వి.ఎస్.ఎస్.రాజు, జి.రవికుమార్, పి.ఎస్.ఎస్.సాయిబాబా, యు.సమత

పర్యవేక్షక ఇంజినీర్ సర్కిల్: వి.నరసరాజు, జి.బంగారినాయుడు, డి.వి.ఎస్.ప్రసాద్,ఎస్.శారద, జి.వీరలక్ష్మి

జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత శాఖలో:

ఎస్.ఉమాలక్ష్మి, వి.సంతోష్‌కుమార్

ఉప రవాణా కమిషనర్ కార్యాలయం: ఎ.వెంకటరమణ, వి.ఐశ్వర్య లక్ష్మి, పి.వెంకటరెడ్డి

విజయనగరం సాంఘిక సంక్షేమం, సాధికారత శాఖ: డి.వి.సత్యనారాయణ కె.రామాంజనేయులు, ఎం.శ్రీనివాసరావు,

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ: టి.జయశ్రీ, ఎస్.సత్యవతి

జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ: ఎస్.శాంతారావు, సి.హెచ్.సత్యం

కార్మిక శాఖ: జి.ఎస్.ఎస్.కె.శ్రీనివాసరావు, పి.లక్ష్మీనారాయణ సాయి

మార్కెటింగ్ శాఖ: టి.వి.రమణమూర్తి, జి.వి.శేషుకుమారి.

కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం: డాక్టర్ ఎస్‌వీఎస్ సూర్యనారాయణ

ఉన్నత విద్యాశాఖ: డాక్టర్ స్వప్న హైందవి

విజయనగరం మహారాజా స్వయం ప్రతిపత్తి కళాశాల: డాక్టర్ ఎం.సాంబశివరావు

విజయనగరం ఎం.ఆర్.ఎ.జి.ఆర్.ప్రభుత్వ పాలిటెక్నిక్: టి.నాగకృష్ణ.

జిల్లా విద్యాశాఖ : కె.వాసుదేవరావు, టి.సన్యాసిరాజు, పి.నాగరాజు, టి.భానుప్రసాద్

సమగ్ర శిక్ష: వి.గోపిచంద్, జి.సంధ్యారాణి, కె.రాంబాబు

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ: వై.శ్రీను

జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ: ఎ.వెంకటరావు, ఐ.లక్ష్మి,

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ: మురల రత్నాబాయి,

భూగర్భ జలగణన శాఖ: ఎం.వి.పి.రాజు,

నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ: వి.అనిల్‌కుమార్, పి.సురేష్,

ప్రణాళికా శాఖ: ఎస్.వి.కె.మహలక్ష్మి, డి.వేణునాయుడు, పి.ఉమా శివ ప్రసాద్, టి.రవి

రహదారులు, భవనముల శాఖ: వి.రవికుమార్, వి.నాగభూషణరావు, బి.చంద్రశేఖర్.

విజయనగరం లీడ్‌బ్యాంకు: అబ్దుల్ హుస్సేబ్ అమీర్, ఎల్.ఆర్.విజయశ్రీ, పి.నరేష్, నేరళ్ల రమేష్, సి.హెచ్. ఉమా మహేశ్వరరావు, గంటా పైడిరాజు, జేసుబాబు రెడ్డి, పూసర్ల కిశోర్ కుమార్, బి.శ్రీనివాసరావు, వై.ఎల్.కె.ప్రసాద్, పొన్నాన ఈశ్వరరావు,

జిల్లా ఖజానా కార్యాలయం: బి.వి.ఎస్.ఎం.నాయుడు, వి.సరస్వతమ్మ, ఎ.రాజేష్, వై.అప్పలనాయుడు.

ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయం: వి.సబిత, ఎ.విజయ,

జిల్లా ఆడిట్ శాఖ: సీహెచ్.ప్రభావతి

జిల్లా ప్రజా పరిషత్‌లో: ఎస్.రామకృష్ణ, జి.వెంకటరావు, ఎన్.రాజేశ్వరి, పి.వి.రమణమూర్తి, జి.సురేష్‌బాబు, ఆర్.మారుతీ అజయ్.

గ్రామ, వార్డు సచివాలయ శాఖ: అశోక్ కుమార్ గిన్ని, సుబ్బారెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్, బూర్లె ఆదిలక్ష్మి, డోల రాము, పెదపతి జ్యోత్స్న, గరుడపల్లి సాయికుమార్, సామ్సన్ బాబు సిర్లా, కోడి వెంకటరమణ, పిన్నింటి లోకేష్, స్వప్న, దూపం రవికుమార్, వెమలి మధుమనోహర్, యడ్ల సత్యనారాయణ, కె.పార్వతి, గుంపా అజయ్ కుమార్, లొడగల మధు, చదలవాడ రాజేశ్వరి, పతివాడ అన్నపూర్ణ, లఖినా తులసిరావు

వాణిజ్య పన్నుల శాఖ: జి.రమేష్ కుమార్, వై.మన్మథరావు, జె.నరసింగరావు, ఆర్.బుచ్చిబాబు, వై.శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆపరేషన్ సర్కిల్: కేవీఎస్.సత్యనారాయణ, బి.వెంకటరావు, డి.దాలయ్య, సీహెచ్ అప్పన్న, పీఏఎస్ నాయుడు, ఎస్.సత్యనారాయణ, ఆర్.శిరీష, షేక్ షఫీ, ఐ.సురేష్, పి.శివ గణేష్

ఎంఈఎంఎస్ – 108 సేవలు: దాసరి స్వాతి, గోపిశెట్టి విజయ్‌కుమార్, ఆర్.కరుణాకరరావు

విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు

విజయనగరం అర్బన్: భారత 77వ స్వాతంత్య్ర దినోత్సవం పట్టణంలోని వివిధ విద్యాలయాల్లో మంగళవారం ఘనంగా జరిగింది. తొలుత జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొని తరువాత దేశభక్తి గీతాలాపన, నృత్యరూపకాలను ప్రదర్శించి విద్యార్థులు దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయా సంస్థలు ప్రోత్సాహక బహుమతులను అందించాయి.

జేఎన్‌టీయూ జీవీలో..

పట్టణంలోని జేఎన్‌టీయూ గురజాడ విజయనగరంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్య్రమన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, యువత దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, డైరెక్టర్లు ప్రొఫసర్లు కె.బాబులు, డి.రాజ్యలక్ష్మి, ఆర్.జేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ్, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రీయ గిరిజన యూనివర్సిటీలో..

నగర శివారున ఉన్న కేంద్రీయ గిరిజన ప్రాంగణంలో వీసీ ప్రొఫెసర్ టీవీకట్టిమణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసమగ్రత కాపాడే విషయంలో ప్రతి విద్యార్థికీ కీలక బాధ్యత ఉందని, స్వాతంత్య్రం కోసం త్యాగాలు చేసిన దేశనాయకులను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీన్స్ ఆఫ్ స్కూల్స్ ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు, ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజన యూనివర్సిటీలో జెండాకు అభివాదం చేస్తున్న యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీవీ కట్టిమణి



జేఎన్‌టీయూలో జెండా ఎగురవేస్తున్న యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

పట్టణంలోని సంస్కృత కళాశాల ప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శుభ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక పేర్లవారి వీధిలో గల మూగ, చెవిటి ఉన్నత పాఠశాలలో సంస్థ సంయుక్త కార్యదర్శి కేఆర్‌డీప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ గవర్నరీ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమతానంద స్వామి అస్తమయం



సమతానంద స్వామీజీ (ఫైల్)

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధి థామస్‌పేటలో గల దుర్గా పీఠం పీఠాధిపతి సమతానంద స్వామీజీ సోమవారం రాత్రి అస్తమించారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో అసువులు బాశారు. తన ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఉత్తరాంధ్రలో ఆయన మంచి పేరుప్రఖ్యాతులు పొందారు. స్వామీజీ భౌతికకాయాన్ని భక్తుల సందర్శనార్థం పీఠంలోనే ఉంచారు. బుధవారం ఉదయం దుర్గా పీఠం ఆవరణలో స్వామికి అంత్యక్రియలు జరిపించనున్నట్లు ఆయన ప్రధాన శిష్యుడు శ్రవణ చైతన్య స్వామి తెలిపారు.

కాలువలో మృతదేహం లభ్యం



పిట్ట విజయ మృతదేహం

జియ్యమ్మవలస: పార్వతీపురంలోని జనశక్తి కాలనీకి చెందిన పిట్ట విజయ(65) మృతదేహం జియ్యమ్మవలస మండలంలోని తురకనాయుడువలస ఊరు శివారులో ఉన్న తోటపల్లి ఎడమ కాలువలో మంగళవారం లభ్యమైనట్లు ఎస్సై అనీష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పిట్ట విజయ తోటపల్లి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడగా మృతదేహం కొట్టుకు వచ్చి తురకనాయుడువలస సమీపంలో లభ్యమైంది. మృతురాలి భర్త అప్పలస్వామి (68) రిటైర్డ్ బ్యాంకు మేనేజర్. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనీష్ తెలిపారు.